# సమాజానికి సంస్కృతాన్ని చేరువచేయాలి

## తిరుపతిలో మూడు రోజుల పాటు జాతీయ సంస్కృత సమ్మేళనం

**తిరుపతి(విద్య), న్యూస్‌టుడే:** సమాజానికి సంస్కృతాన్ని చేరువచేయాలనే తలంపుతో తిరుపతిలోని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో భారత ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, కేంద్ర సాహిత్య అకాడమీ సంయుక్తంగా జాతీయ సంస్కృత సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు వీసీ ఆచార్య జీఎస్‌ఆర్ కృష్ణమూర్తి అన్నారు. ఈనెల 12- 14 వరకు మూడు రోజుల పాటు వర్సిటీలో జరిగే కార్యక్రమానికి సంబంధించి వర్సిటీ అతిథిగృహంలో మంగళవారం విలేకర్లతో మాట్లాడారు. మూడు రోజులు వివిధ కార్యక్రమాలు ఉంటాయని వివరించారు. బుధవారం ప్రారంభ సభకు కేరళ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్‌ఖాన్, సాంస్కృతిక మంత్రిత్వ శాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ హాజరవుతారన్నారు. మధ్యాహ్నం సభకు అసోం గవర్నర్ గులాబ్ చంద్ కటారియా, వర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ ఎన్ గోపాలస్వామితో పాటు పలువురు పాల్గొంటారని వివరించారు. 14వ తేదీన ముగింపు సభకు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ హాజరవుతారన్నారు. సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసరావు, వర్సిటీ రిజిస్ట్రార్ చల్లా వెంకటేశ్వర్, ఇన్‌ఛార్జి ఫైనాన్స్ అధికారి, పీఆర్‌వో చక్రవర్తి రాఘవన్, కార్యక్రమ నిర్వాహకులు ఆచార్య గణపతిభట్ పాల్గొన్నారు.



సంస్కృతభాషా జనజాగరణ ర్యాలీలో పాల్గొన్న వీసీ తదితరులు

- జాతీయ సంస్కృత సమ్మేళనాన్ని పురస్కరించుకుని వర్సిటీ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం సంస్కృతభాషా జనజాగరణ ర్యాలీ నిర్వహించారు.